ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

Regd. A-389

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
డిస్ప్లేయర్ 240 చె.సి. వరకు చె.సి. 14 1-80
కాంట్రాక్టు 260 చె.సి. 12 కాలంకు ... 1-30
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు చె.సి. ... 2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు చె.సి. ... 1-80
వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి చందా రేట్లు

	నమంతు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు కాలంకు	8-25	9-25	11-00
ఒక కాలంకు	2-75	—	—

సంపుటి 7 : సంచిక 38 ★ సికిందరాబాద్ 8-11-1966 మంగళవారం ★ 6 పేజీలు : 8 పైసలు

పార్లమెంట్ ఎదుట లక్షల దీపప్రదర్శకులపై కాల్పులు

ఏడుగురి మృతి, వందలమందికి గాయాలు: అల్లర్లు, దహనకాండ, దౌర్జన్యాలు వ్యాపించగా ఢిల్లీలో కర్ఫ్యూ

కామరాజ్, కొత్తరఘురామయ్య ఇళ్లు, అనేక ఇతర భవనాలు దగ్ధం

న్యూఢిల్లీ, నవంబర్ 7 (పి.టి.ఐ.యు.ఎన్.ఐ)

ఢిల్లీలో నేడు ఉధృత స్థాయిలో ప్రదర్శనలు, అల్లర్లు, హింసాకాండ పోలీసు కాల్పులు జరిగి కనీసం ఏడుగురు ప్రాణాలు బలిగొన్నాయి—క్షతగాత్రుల సంఖ్య కొన్నివందలు.

పార్లమెంట్ భవనం ఎదుట అతలాకుతలం అయింది గోవధ నిషేధాన్ని కోరుతూ జరిపిన ప్రదర్శనలు జరిపిన వందలాది ప్రదర్శనలలో అల్లరి మూకలు చెలరేగి అక్కడి దగ్గరలో ఉన్న అపీసులపై దాడిచేశారు—కనిపించిన కార్లను, బస్సులను, లారీలను, దుకాణాలను ధ్వంసం చేశారు—సినిమా హాళ్ళమీద కర్రా రాళ్ళు విరుచుకుపడి ధ్వంసం చేశారు.

పరిస్థితులు విషమించి, అల్లరి పాత ఢిల్లీలోనూ, కొత్త ఢిల్లీలోనూ వ్యాపిస్తుంగా అదిశారులు రెండురోజుల కర్ఫ్యూ విధించారు. ఇతే రాత్రి పొద్దు పోయినతర్వాత పరిస్థితిని పునః సమీక్షించి రేపు ఉదయం 7 గంటల వరకు మాత్రమే కర్ఫ్యూ అమలు జరపాలని నిర్ణయించారు.

పార్లమెంట్ భవనంవద్ద ప్రదర్శకులు తెరగొట్టడానికి పోలీసులు మొదట బాష్పవాయువు ప్రయోగించారు. తర్వాత లాఠీచార్జి చేశారు. అప్పటికీ ప్రయోజనంలేకపోగా అల్లరి రగుంపులు కాంగ్రెస్ పార్టీ ఆఫీసు మొదలైన అనేక భవనాలనుండి వెడుతూ ఎక్కడికక్కడ ధ్వంసకాండ జరిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడి నివాసంపైన కాల్పులు జరిపి ఇంటికి తగులబెట్టారు. పరవాలా శాఖామంత్రి (శ్రీ) కొత్తరఘురామయ్య గృహంపై కూడా దాడి జరిగింది.

పోలీసులు ఒకవంక బాష్పవాయువు ప్రయోగిస్తుండగా ప్రదర్శకులు మరోవంక పార్లమెంట్ వీధిలోని భవనాలలోని ప్రెటోల్ డిపోల గుడ్డలు, కాగితాలు విసిరి తగులబెట్టారు.

ఇండియన్ రేడియో భవనంలో మూడు గదులు తగులబడ్డాయి. ఒక వార్తాసంస్థ కార్యాలయానికి కూడా నష్టం జరిగింది.

ఇండియన్ ఆయిల్ కంపెనీ పెట్రోల్ పంపు పూర్తిగా దగ్ధమైంది.

వీధులలో గాజు పెంకులు, చెప్పులు చిందరవందరగా పడున్నాయి.

నగరంలో ముఖ్య కేంద్రాల వద్ద పేటి రాత్రి సైనికులు పహారా తిరుగుతున్నారు.

ఇందిరా సందర్శన

కర్ఫ్యూ మూలంగా నిర్జనమయ్యంగా ఉన్న ఢిల్లీ నగర ముఖ్య వీధులలో ప్రధాని ఇందిరాగాంధీ పేటిరాత్రి సంచరించారు. పార్లమెంట్ వీధి కాంగ్రెస్ పేపర్, దర్యాగంజ్, హారీ బావులీ ప్రాంతాలను అమెచూపారు. ముందుగా ప్రకటించకుండా ఆమె ఇలా పర్యటన జరిపారు.

హోమ్‌మంత్రి (శ్రీ) నందా కూడా పేటిరాత్రి వివిధ ప్రాంతాలలో తిరిగి, అల్లర్లవల్ల జరిగిన నష్టాలను తెలుసుకున్నారు.

గోవధ నిషేధోద్యమ ప్రదర్శకులపై పోలీసులాల్పులను నిరసిస్తూ గోరక్షణ మహాభియాన్ సమితి ఖండించింది. పోలీసుల దౌర్జన్యాలపట్ల ఆందోళనగా సమితి రేపు హర్తాల్ జరుపుతున్నది.

అల్లరి మూకలు ప్రదర్శనల సమయంలో సాగించిన హింసాకాండ వల్ల గోవధనిషేధానికి జరుగుతున్న పవిత్ర ఉద్యమానికి నష్టలేని హానికలిగిందనిరాజ్యసభలోని జనసంఘ పక్షం నాయకుడు (శ్రీ) వాజ్‌పాయి లోక్‌సభ ఇండిపెండెంట్ సభ్యుడు (శ్రీ) ప్రకాశ్‌వీర్ శాస్త్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేటి సంఘటనలనుగురించి వ్యాయవిచారణ జరిపించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కామరాజ్ ఇంటిపై దాడి

కాంగ్రెస్ అధ్యక్షుని నివాస గృహం (మిగతా 5వ పేజీలో)

పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం ఆందోళన

న్యూఢిల్లీ, నవంబరు 7 (పిటిఐ)

ఢిల్లీలో నేడు జరిగినహింసకాండవల్ల పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం ఆందోళన చెందినదని పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కార్యవర్గ సమావేశాన్ని నేడు అప్పటికప్పుడు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని కార్యవర్గం నిర్ణయానికి వచ్చినట్టు ఆ సమావేశానంతరం పార్టీ ప్రతినిధి తెలిపారు.

ప్రధాని అధ్యక్షత వహించిన ఆ సమావేశానికి (శ్రీ) యశ్వంతరావు చవాన్, శరీన్ చౌధరి, జి. ఎస్. పాఠక్, నువాల్ వీర్ శాస్త్రి, అతుల్యఘోష్, జోచిమ్ అల్వా ప్రభృతులు హాజరైనారు.

న్యాయవిచారణకై ప్రతిపక్షాల అభ్యర్థన

గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా

న్యూఢిల్లీ నవంబరు 7 పి.టి.ఐ

నేడు పార్లమెంటు భవనం ముందు జరిగిన హింసాకాండ పట్ల తీవ్రంగా గాయపడడానికి కారణమైన అల్లర్లు హింసాకాండను స్వతంత్రంగా అణచివేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొనగలదని హోమ్ మంత్రి (శ్రీ) జి యల్ నందా నేడు లోక్‌సభలో ఉద్వేగభరితంగా ఉన్నలోక్ సభలో ప్రకటనచేస్తూ హామీ ఇచ్చారు

తరువాతదిన అసమర్థమైన సమాధానాన్ని బట్టి గాయపడిన వారిలో ఇద్దరు పరలోకంలోనారని శ్రీనందా ప్రకటించారు

పార్లమెంటు భవనంకు సమీపాన జరిగిన ఈ సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని ప్రతిపక్షసభ్యులు అభ్యర్థించారు న్యాయవిచారణ జరిపించాలని పతిపక్ష సభ్యులు కోరినప్పుడల్లా వద్దు వద్దు అని కాంగ్రెస్ సభ్యులు కేకలు వేశారు

ఇద్దరు కాంగ్రెసు సభ్యులు సోమనాథ్ ఛటర్జీ ప్రకటన పట్ల అసంతృప్తి వ్యక్తపరిచారు. పార్లమెంటు భవనం వద్ద జరిగిన సంఘటనలు గైకొనడం జాలదని ఆ చర్యలు ఢిల్లీ నగరమంతటికీ విస్తరింపచేయాలని శ్రీమతి మహతాబ్ గోష్ అన్నారు

కాంగ్రెస్ సభ్యులు కాన్పిక్ తీసుకుపోయి ప్రశ్నలు అడిగారు. ప్రభుత్వం గైకొనగలదని హోమ్ మంత్రి (శ్రీ) జి యల్ నందా నేడు లోక్‌సభలో ఉద్వేగభరితంగా ఉన్నలోక్ సభలో ప్రకటనచేస్తూ హామీ ఇచ్చారు

తరువాతదిన అసమర్థమైన సమాధానాన్ని బట్టి గాయపడిన వారిలో ఇద్దరు పరలోకంలోనారని శ్రీనందా ప్రకటించారు

పార్లమెంటు భవనంకు సమీపాన జరిగిన ఈ సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని అభ్యర్థించారు గోవధనిషేధోద్యమాన్ని తీవ్రతరం చేయమని పిలుపులను ప్రకటించి (శ్రీ) నందాయేనని స్వతంత్ర పార్టీ సభ్యుడు (శ్రీ) దయాళాలు పలికారు కయ్యానిస్టు సభ్యుడు (శ్రీ) భూపేష్‌గుప్త అరోపించారు

లోక్‌సభలో జనసంఘం నాయకుడు (శ్రీ) యు.ఎన్. ప్రకటించి మాట్లాడుతూ గోవధనిషేధోద్యమంపాలిస్తున్న బాటిలో పిల్చిన్న వారులు కొంతమంది ప్రవేశించి దుశ్చర్యలకు పాల్పడినారనిఅన్నారు.

ఇట్టి సంఘటనలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా గట్టిచర్యలుతీసుకోవాలని (శ్రీ) అంబ్రజిత్ గుప్త (రామ్యూ) విజ్ఞప్తి చేశారు.

దేశంలో స్వేచ్ఛ ప్రశాంతమైన పార్లమెంటరీ సంస్థలు ప్రతిపక్ష ఉనికిని కాపాడాలని తీవ్రవాదులు పలుకుతారని (శ్రీ) హెచ్. వి. కామత్ విజ్ఞప్తి చేశారు.

అనవసరం సభ్యులు ప్రజాస్వామ్యాన్నిదమ్ వ్యక్తపరచ సమాధానాలు ముగించేటట్లు సమస్యలేమీ ప్రకటనలు చేసినట్టు ప్రకటనలు లోక్‌సభలో జరగకుండా చేయాలనీ అ చర్యలు ధ్వంసకాండ జరిపారు.

కాంగ్రెస్ అధ్యక్షుడి నివాసంపైన కాల్పులు జరిపి ఇంటికి తగులబెట్టారు, పరవాలా శాఖామంత్రి (శ్రీ) కొత్తరఘురామయ్య గృహంపై కూడా దాడి జరిగింది.

పోలీసులు ఒకవంక బాష్పవాయువు ప్రయోగిస్తుండగా ప్రదర్శకులు మరోవంక పార్లమెంట్ వీధిలోని భవనాలలోని ప్రెటోల్ డిపోల గుడ్డలు, కాగితాలు విసిరి తగులబెట్టారు

ఇండియన్ రేడియో భవనంలో మూడు గదులు తగులబడ్డాయి. ఒక వార్తాసంస్థ కార్యాలయానికి కూడా నష్టం జరిగింది.

ఇండియన్ ఆయిల్ కంపెనీ పెట్రోల్ పంపు పూర్తిగా దగ్ధమైంది

వీధులలో గాజు పెంకులు, చెప్పులు

రాష్ట్రమంత్రి వర్గంపై అవిశ్వాసతీర్మానం ప్రతిపాదనకుయత్నం

హైదరాబాద్ నవంబర్ 7 యు ఎన్. ఐ

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపాదించడంలో విఫలమైనందువల్ల (శ్రీ) బెజ్వాడ నందిరెడ్డి మంత్రివర్గంపై అవిశ్వాస రాహిత్య తీర్మానం ప్రతిపాదించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

నవంబర్ 15వ తేదిన ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశంలో ఈ తీర్మానం చర్చకు రావచ్చును

అసెంబ్లీలో అధికార కమ్యూనిస్టు పార్టీకి చెందిన (శ్రీ) జరిమెల బాగిరెడ్డి రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖలో ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలియజేశారు. అలా జరగని పక్షంలో మంత్రివర్గంపై తమ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతుందని ఆయన తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం మనకు అనుకూలంగానే నిర్ణయిస్తున్నదని చెప్పి శ్రీ అమృతరావు చేసిన దీక్షాపరిత్యాగం చేయించడం ద్వారా ప్రజలను ముగ్ధపూర్వకంగా పెడదారిపట్టించి, "గొప్ప (డ్రామా" తలపెట్టిందని ఆయన రాష్ట్ర మంత్రి వర్గాన్ని నిందించారు.

మక్దూమ్ దీక్ష విరమణ

హైదరాబాద్, నవంబర్ 7 (పి టి ఐ)

మితవాద కమ్యూనిస్టు నాయకుడు (శ్రీ) మక్దూమ్ మొహియుద్దీన్ తొడ్డు బియ్యంధర తగ్గించాలని కోరుతూ గత అక్టోబరు 27 నుండి ప్రారంభించిన నిరాహారదీక్షను ముఖ్యమంత్రి నేపథ్యంలో కొన్ని హామీలను పురస్కరించుకొని విరమించారు.

తొమ్మిదేళ్ళ హరిజన బాలికపట్ల జరిగిన అత్యాచారం పుచ్చుకొని ఆయన దీక్షా విరమణ చేశారు.

డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ సియానక్ సంపాదక ఎడిటర్ (శ్రీ) అబిదలీ ఖాన్ నిన్న నేడు ముఖ్యమంత్రి నివాసంకాని అక్కడ్లు బియ్యం ధర తగ్గించాలన్న ఆ డిమాండ్లను అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆహార కార్పొరేషన్ తోను ఆహార మంత్రిత్వశాఖ అధికారులతోను ఈ విషయం చర్చించగలనని ముఖ్యమంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతమాత్రం అవకాశమున్నా రాష్ట్రంలో నివిధి యోగ్యమైన ధరలు ప్రజలకు దృష్ట్యా ఉండేటట్లు చేయడానికి తాను సిద్ధంగా ఉంటగలనని ఆయన అన్నారు.

కేంద్రహోమ్ మంత్రిత్వ శాఖను మరొకరికి అప్పగించే సూచన

న్యూఢిల్లీ నవంబరు 7 [పి టి ఐ]

కేంద్ర మంత్రివర్గంలో చేయవలసిన కొన్ని మార్పులను గురించి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నేడు చర్చించి నిర్ణయాన్ని ప్రధానికి వదలి వేసినట్టు లాబీ వర్గాలద్వారా తెలిసినది.

ఇటీవల దేశమంతటా ముఖ్యంగా నేడు పార్లమెంటు భవనంముందు జరిగిన హింసాత్మక సంఘటనల దృష్ట్యా కేంద్ర హోం మంత్రి (శ్రీ) నందాపై గల బాధ్యత విషయం ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తున్నది

హోమ్ మంత్రిత్వశాఖను మార్చాలని కొందరు సభ్యులు సూచించినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ నాయకుడు (శ్రీ) అతుల్యఘోష్ చర్చను ప్రారంభించారు. దేశంలో వెలకొన్న పరిస్థితి చక్కదిద్దేటానికి ప్రస్తుతమంత్రి వర్గాన్ని రద్దుచేయాలని ఆయన సూచించినట్టు చెప్పారు.

(శ్రీ) నందా ఈ సమావేశానికి హాజరైనారు కాని ఏం మాట్లాడలేదు.

సభ్యులు చెప్పిన అభిప్రాయాలను పరిశీలించగలనని ప్రధాని అన్నట్టు తెలిసింది

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశం జరిగిన వెంటనే కేంద్ర హోమ్ మంత్రి (శ్రీ) జి.యల్. నందా ప్రధానిని కలుసుకున్నారు.

పార్టీ సమావేశంలో (శ్రీ) అతుల్య ఘోష్‌తో సహా కొందరు సభ్యులు (శ్రీ) నందా రాజీనామా చేయాలని కోరినట్టు తెలిసింది.

పరిస్థితి చెడుగొనడంలో హోమ్ మంత్రి అవలంబించిన వైఖరిని విమర్శించిన వారిలో (శ్రీ) ఎస్. కె. పాటిల్ కూడా ఉన్నారు.

పార్టీ కార్యవర్గంలో సాగిన చర్చ విషయంలో (శ్రీ) నందా ప్రధానిని తన అభిప్రాయాలు స్పష్టంగా తెలియజేసి నిర్ణయాన్ని అమెకు వదలివేసినట్టు లాబీ వర్గాలద్వారా తెలియవచ్చింది.

హోమ్ మంత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు (శ్రీ) కామరాజ్‌తోకూడా సమస్యపై చర్చించినట్టు తెలుస్తున్నది.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై లోక్‌సభ నుండి

విమలాదేవి నిష్క్రమణ

న్యూఢిల్లీ, నవంబరు 7 పి. టి. ఐ)

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటువిషయాన్ని లోక్ సభలో చర్చకు తీసుకురావాలని జరిగినయత్నం విఫలమైన అనంతరం స్పీకర్ ఆదేశానుసారం (శ్రీమతి విమలాదేవి (కమ్యూ) సభనుండి వెళ్ళిపోయారు

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు పై కేంద్ర ప్రభుత్వం దేనిని ప్రకటించిన, ఆంధ్రప్రదేశ్‌లో వెలకొన్న పరిస్థితిని గురించి చర్చించాలని మాదిరిగా ఆమె ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిశీలనకు స్వీకరించాలని ప్రశ్నోత్తరాల సమాప్తి అనంతరం (శ్రీమతి విమలాదేవి స్పీకరును కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ఆస్తి ధ్వంసమైన విషయంపై మంత్రి (శ్రీ) పాటిల్ చేసిన కొన్ని వ్యాఖ్యలను ఆమె నిశితంగా విమర్శించారు. అసలే ఆందోళన చెందిఉన్న ఆంధ్రులను రెచ్చగొట్టడానికి పాటిల్ యత్నించడంవల్ల ఆమె విచారం ప్రకటించారు.

ఉక్కు ఫ్యాక్టరీపై ప్రధాని ఇందిరతో గోపాలరెడ్డి చర్చలు

న్యూఢిల్లీ నవంబర్ 7 పి టి. ఐ)

ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్ర మంత్రి (శ్రీ) టి. ఎన్. సింగ్ చేసిన ప్రకటనవల్ల వెలకొన్న పరిస్థితి గురించి చర్చించేనిమిత్తం రేపు హైదరాబాద్‌లో జరిగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి హాజరయినున్న (శ్రీ) బెజవాడ గోపాలరెడ్డి నేడు ప్రధాని (గ్రామాలకు వ్యాపిస్తున్న ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం కార్యకలాపాలు నేడు చేపట్టి)

తోటి, కాంగ్రెస్ అధ్యక్షునితోటి సమావేశమైనారు,

నేటి వి. ఏ. ఏ కార్యవర్గ సమావేశానికి (శ్రీ) గోపాలరెడ్డి హాజరై సభ్యులకు పరిస్థితి వివరించాలని ఆంధ్రా పార్టీలోని పార్లమెంటు సభ్యులు నేడు అత్యవసర సమావేశం జరిపి నిర్ణయించారు.

(శ్రీ) గోపాల్ రెడ్డితో పాటు కార్యదర్శి ఎల్. రావు, (శ్రీ) వి. యస్ మూర్తి కూడా హైదరాబాద్ వెళ్ళారు.

అమృతరావు నిర్ణయం

విశాఖపట్నం :

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ [illegible] ముఖ్యమంత్రి ప్రధాని తమకు ఇచ్చినహామీని నిలబెట్టుకోవడానికి తాను ఢిల్లీకివచ్చి అక్కడనే తిరిగి ప్రయోగవేళం ప్రారంభిస్తానని గత గురువారంనాడు విశాఖపట్నం దీక్షను విరమించిన (శ్రీ) టి. అమృతరావు నిన్న ప్రధాని (శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక టెలిగ్రామ్ పంపించారు.

(శ్రీమతి ఇందిరతో మాట్లాడడానికి తాను ఒకటి రెండు రోజులలోనే ఢిల్లీకి బయలుదేరు తున్నానని కూడా (శ్రీ) అమృతరావు తన టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 7

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ నేడు లోకసభాస్థానాలకు సిఫార్సులు చేసిన అభ్యర్థులలో ముఖ్యులు జాకీర్ ఎస్, హుసేన్ ఎహిర్ (శ్రీ) రామోదరం సంజీవయ్య, కొత్త రఘురామయ్య డా కే. బి. రామకృష్ణారావు.

ప్రదేశ్ ఎన్నికలకమిటీ సమావేశాలు నవంబరు 8 నుండి జరుగుతున్నాయి. నేటికి 287 అసెంబ్లీ స్థానాలకుగాను 41, లోకసభ స్థానాలకు అభ్యర్థుల్ని సిఫార్సు చేయడం పూర్తి అయింది. ఆరు లోక్‌సభ స్థానాలకు, ఉపఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నిర్ణయం ముఖ్యమంత్రి, పి.సి.సి అధ్యక్షులు పి.సి.సి అధ్యక్షులు చేశారు.

మూడు రోజులలో మొత్తం పనిగడిచేటట్లు పాటు జరిగిన పి.సి.సి సమావేశాలకు కేంద్ర పరిశీలకులు (శ్రీ) పి. ఆర్. చవాన్, హోంమంత్రి లాలు.

పి.సి.సి లోని 11 మంది సభ్యులలో ఏడుగురు విదుగుబాటువర్గ సభ్యులు వేరుగా సమావేశమై అభ్యర్థుల్ని సిఫార్సు చేసారు అభ్యర్థుల్ని గురించిన సంపూర్ణ సమాచారం అందజేయలేదన్న కారణంపై తిరుగుబాటు సభ్యులు పి.సి.సి సమావేశాలను బహిష్కరించారు.

ఒక ఆరోగ్య మంత్రి (శ్రీ) శివశంకరు ప్రసాద్ తప్ప ప్రస్తుత మంత్రులందరి పేర్లను, ఎన్నికల కమిటీ సభ్యులందరి పేర్లను పి.సి.సి సిఫార్సు చేసింది.

ముఖ్య మంత్రి (శ్రీ) బ్రహ్మానందరెడ్డి పేరును అయన స్వంత నియోజకవర్గం పరకాలపాటు పెటనుండి, పి.సి.సి అధ్యక్షుడి పేరును వాయిల్యాడు నియోజకవర్గం నుండి సిఫార్సు చేశారు.

లోక్ సభకు సూచించినవారిలో 22 మంది కొత్తవారు, అధిక సంఖ్యాకులు పాత సభ్యులే.

(శ్రీ) జాకూరు, పాలకుర్తి, విశాఖపట్నం తిరుపతి, చిత్తూరు, రాజంపేట హిందూపురం నియోజక వర్గాలకు అభ్యర్థుల సిఫార్సు నిర్ణయం ముఖ్యమంత్రికి పి.సి.సి అధ్యక్షునికి వదలి పెట్టారు.

ఇతర పార్లమెంటరీ నియోజకవర్గాలకు పి.ఇ.సి ప్రేంద పేర్కొన్న అభ్యర్థుల పెర్లు సిఫార్సు చేసింది.

బొమ్మిలి పెద్దేటిరామస్వామిబాయుడు భద్రాచలం (రిజర్వు) శ్రీమతి రారాబాయి ఆనందరావు, అనకాపల్లి (శ్రీ) కె. వెంకటరామేశం, కాకినాడ (శ్రీ) మొహమ్మద్ ఇస్మాయిల్; రాజమండ్రి (శ్రీ) గోవిందరెడ్డి లింగరాజు; ఏలూరు (శ్రీ) కొమ్మారెడ్డి సూర్యనారాయణ, గుడివాడ (శ్రీ) దుగ్గిరాలపాటి రామకృష్ణయ్య విజయవాడ జాకీర్ కె.యల్. రావు; మచిలీపట్నం (శ్రీ) యార్లగడ్డ అంజిరెడ్డి ప్రకాశం; ఒంగోలు (శ్రీ) కొత్త రఘురామయ్య; గుంటూరు (శ్రీమతి కొండా పార్వతి దేవి; నరసరావుపేట (శ్రీ) బి. గోపాలరెడ్డి; నెల్లూరు (రిజర్వు) (శ్రీ) అర్. దేవదానం, కడప (శ్రీమతి కె. రామసుబ్బమ్మ; హిందూపూర్ (శ్రీ) కె. వి. (శ్రీనివాసరెడ్డి; అనంతపూర్

(మిగతా 5వ పేజీలో)

సాతూరునుండి మద్రాస్ అసెంబ్లీకి కామరాజ్ పోటీ చేసే సూచన

మద్రాస్, నవంబరు 7 (పిటిఐ)

కామరాజ్‌నాడార్ సాతూరు నియోజకవర్గంనుండి మద్రాసు అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థుడు (శ్రీ) కె. కామరాజ్ పోటీచేస్తారని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఉక్కుఫ్యాక్టరీపై మధ్యప్రదేశ్‌లో కూడా ఉద్యమం

[illegible] నవంబరు 7 [పి టి ఐ] [illegible] తెలియచేసిన [illegible] ఫ్యాక్టరీని [illegible] ఏర్పాటు [illegible] ఉద్యమం [illegible] సమితి విజ్ఞప్తి [illegible] పురస్కరించుకొని [illegible] పిలుపునిచ్చారు. కొండన్‌గామ్‌లో నేడు [illegible] పిలుపునిచ్చారు ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ జరిపారు.

మధ్యప్రదేశ్‌లోని ఇతరచోట్లకూడా ఆ సమస్యపై బంద్ ఉద్యమాలు జరుగుతాయని కార్యదర్శుల సమితి కార్యదర్శి తెలిపారు.

ఇప్పట్లో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణావకాశాలు లేవని ప్రధాని వివరణ

హింసాత్మక చర్యలను సహించేది లేదని

లోక్‌సభలో ప్రకటన: అవిశ్వాస తీర్మానం ఓటుమీ

న్యూఢిల్లీ, నవంబరు 7 (యు.ఎన్.ఐ.-పి టి.ఐ)

విశాఖపట్టణంవద్దనాని నేలంవద్ద కాని ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పకుండా చేయడానికి కుట్ర జరిగినదనే మాట యథార్థం కాదని ప్రధాని (శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు సంకల్పాన్ని విరమించుకోలేదు. అయితే అద్యతన కాలంలో పాస్తవరూపం పరిణతి అవకాశాలుకాని ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుకు పరదం వేసుకొనడం పరిస్థితి అనుగుణమైనదిగా కనిపించడం లేదని అమె చెప్పారు.

అవిశ్వాస తీర్మానంపై లోక్ సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ అమె పై విధంగా చెప్పారు.

విశాఖపట్టణంవద్ద ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలనే కొత్త పాదపత్రి ఆర్థిక ప్రదేశ్ లో జరుగుతున్న అభివృద్ధిని అమె ఇలా ప్రసంగంలో చేయగా (విస్తారంగా కుంటాలే పై విధంగా చెప్పారు.

ప్రణాళిక స్వరూపస్పష్టంగా తేలితే తప్ప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను పరిశీలించవలసి అయితే దానినిబట్టి ప్రజల కొత్తకలను ప్రోత్సహించేమన్నామనుకోరాదని కూడా అమె అన్నారు.

ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం ఎక్కడో ఒక చోట తొమ్మిది సంవత్సరాల కాలిక వ్యవధిలో పూర్తి అవుతుందని అమె చెప్పారు.

"పనులు పిడుకుంటు"న్నట్టు తమకు లేఖ వచ్చినదని అమె చెప్పారు.

ఆ పద్ధతిలో "ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నిర్ణయాలు చేయించకపోతే అని ప్రశ్నిస్తున్నాను"అని ప్రధాని అన్నారు.

కాంగ్రెస్ సంఘటనలూ, దౌర్జన్య చర్యలకూ పాల్పడే జరిపేయత్నాలను అణచివేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని ప్రధాని ప్రకటించారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలలో జరుగుతున్న దౌర్జన్య సంఘటనలు ఏ పద్ధతి ప్రస్తావిస్తూ, ప్రజలకు తెచ్చి గొట్టడానికి బుద్ధి పూర్వకంగా యత్నాలు జరుగుతున్నాయని అమె అన్నారు. కారణాన్ని దిక్కరించి దోపిడీ, దహనాలకు ట్రావ్స్ మిటర్లుమొదలైన పాపాలకూ దహనాలు చేయడానికి యత్నాలు జరిగినప్పుడు ప్రభుత్వం బలప్రయోగానికి తలపడవలసి వస్తుంది అ పరిస్థితులలో కొన్నిటిని తరిగి సమకూర్చుకోవడం కూడా కష్టమే అంటట్టి అటువంటి పాటిని ధ్వంసం చేయకుండానే యత్నిస్తే బలప్రయోగం తప్ప మరో నిరాశ మార్గం లేదని అమెవివరించారు

అల్లరులు ఎంత ప్రధానము, పాధాన్య మార్గాలు కూడా అంటే ప్రధానమని జాతి పిత చెప్పిన లోదను ఈ సందర్భంలో అమె జ్ఞప్తికి తెచ్చారు ప్రపంచంలో దేశభక్తిని పెంపొందించిన అహింసా మార్గాన్ని మనం అనుసరించాలని

(మిగతా 5వ పేజీలో)

ఉక్కుఫ్యాక్టరీపై ప్రజాభిప్రాయం

[illegible]

పంచాంగం

మంగళవారం—నవంబరు 8

శ్రీమన్మన్మథ నామ సంవత్సర దక్షిణాయణ శరదృతౌ కార్తీక మాసే కృష్ణపక్షే దశమీ తిథౌ మంగళవాసరే ఉత్తరాషాఢ నక్షత్రే శుభయోగే కౌలవ కరణే సూర్యోదయం గం 6-04 ని॥ ల వరకు తర్వాత ఉత్తర వర్జ్యం రాత్రి గం 12-37 ని॥ ల నుండి గం 2-07 ని॥ ల వరకు.

దినమంతయు సర్వ హితకారణముగా శుభము. ఉదయము గృహావసరమందు మార్పులకూ, స్నేహితులేవనకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, క్రిడారంగ సంబంధ విషయములకూ ఇదు మిత్రుల నుండి శుభవార్తా వేతుకూ శుభము.

మధ్యాహ్న పాయం సమయము లు బహిరంగ సభలకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ స్నేహితులకూ వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభము.

వ్యాపారరంగము—వెండి బంగారములు, పతి, జనపనార, పట్టుకుబు, పెట్టుధర హెచ్చును. మూనెలు మూనెగింజలు యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం, 8 నవంబర్ 66

పులుముడుగా ఉన్న వికిరదృశ్యం

జనసంఘం రాష్ట్ర శాఖ కొదిగా యిరుకులోపడింది. ఆ పార్టీ కేంద్రకమిటి అధ్యక్షుడు శ్రీ బలరాజ్ మధోక్ నాగపూర్ నుండి ఒక ప్రకటన చేస్తూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై ప్రధాని ఇందిరా గాంధీ పాలసీని సంపూర్ణంగా బలపరుస్తూ హర్షం ప్రకటించారు దౌర్జన్యంతో కూడిన ఆందోళనలకు కేంద్రం ఎంతమాత్రమూ లొంగరాదని ప్రవచించారు

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వపు పాలసీని యింత బహిరంగంగా జనసంఘం [illegible] ప్రశంసించడం [illegible] ప్రత్యేకమైన విషయం. పంజాబ్ విభజనకు కేంద్రం అంగీకరించి చర్చలు కొనసాగిస్తున్న సమయంలో పంజాబ్‌లో చెలరేగిన దారుణ హింసాకాండను నడిపించిన వారెవరో మనకు తెలియదు.

శ్రీ బలరాజ్ మధోక్ నాగపూర్ నుండి ప్రకటనచేసిన దివాసే ఆంధ్రరాష్ట్ర జనసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు తెనాలినుండి ప్రకటనచేస్తూ, కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులూ, రాష్ట్ర మంత్రివర్గమూ, వెంటనే రాజీనామా చేయాలని విజ్ఞప్తి చేశారు.

అనగా జనసంఘం కేంద్ర నాయకత్వం ఒక పాలసీని అనుసరిస్తూంటే, అదే పార్టీ ఆంధ్ర రాష్ట్ర నాయకత్వం మరొక పాలసీని అనుసరిస్తున్నది.

వైరుధ్యాన్ని ప్రస్ఫుటంగా చూపించేవరికి శ్రీ రామాచార్యులుగారు ఒక వివరణ చేయడానికి అవకాశం ఉంది. తాము చేసిన ప్రకటన జనసంఘం నాయకుడిగా కాక, వ్యక్తిగతంగా చేసినదనీ అది తన స్వంత అభిప్రాయమనీ అనవచ్చును.

ఇరుకు పరిస్థితి వచ్చినప్పుడు రాజకీయ నాయకులందరూ అదే చిట్కాను అవలంబిస్తారు లేదా. పత్రికా ప్రతినిధులు సరిగా రిపోర్టు చేయలేదని, "నేరాన్ని" వాళ్లపైన తోసివేస్తారు.

అధ్యక్షుడు మధోక్‌గారి అభిప్రాయం స్పష్టంగా తేలిపోయింది. రాష్ట్ర శాఖ అవలంబించబోయే పాలసీ ఏమిటో ఇకనైనా స్పష్టంచేయాలి గదా!

ఎక్కడికక్కడ ఎవరికి తోచినట్లు వారు మాటాడే పద్ధతి [illegible] స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీకి భారాళంగా ఉన్నాయి. స్వతంత్రపార్టీకి నిర్నిరోధంగా ఉన్నాయి. జనసంఘంఅనేది సుశిక్షితమైన అఖిలభారతపార్టీ అనీ దానికి పదివాళ్లకు లేవనీ అనుకుంటూ వచ్చాము వాళ్లు కూడా ప్రాంతీయ స్వయం ప్రతిపత్తినిఅనుసరిస్తున్నారా?

అదే నిజమైతే రాజకీయంగా వాళ్ల ప్రాస్వదృష్టికి శ్రీరస్తు శుభమస్తు.

దక్షిణ రాష్ట్రాలలో జనసంఘానికి ఉన్న పలుకుబడి చాలా అల్పమైనది 1962 లో ఆంధ్రరాష్ట్రంలో అభ్యర్థులు మొత్తం చితుగా ఓడిపోవడమే కాకుండా ప్రతి అభ్యర్థీ డిపాజిటు కోల్పోయాడు ఉత్తర భారతంలో నాళ్లకు అక్కడక్కడ కొంత బలం ఉండవచ్చును అది వేరే విషయం. ఆంధ్ర రాష్ట్రంలో సంగతేమిటి? ఇటీవల కొంత అభిమానాన్ని సంపాదించుకుంటున్నారనివింటున్నాము. మధోక్ గారి ప్రకటనతో అది కాస్తా తుడిచిపెటుకుపోతుంది. పైకి ఎన్ని బురుచెప్పినా, దక్షిణరాష్ట్రాలపట్ల జనసంఘం కేంద్రనాయకులకు లోలోపల యత్కించిత్ చులకనభావం ఉన్నట్లు అనిపిస్తుంది. అందువల్ల వచ్చపడేదిదక్షిణరాష్ట్రాలు మాత్రం కావు; ఎన్నటికీ కాశేరవు.

ఇక ఉక్కు ఫ్యాక్టరీ సంగతి అలోచిద్దాము ఆ సమస్య తిరుగుతున్నన్ని మెలికలు యిన్నీ అన్నీ కావు. అమృతరావుగారి అర్థాంతరప్రాయోపవేశం, విరమణ, ధర్మమా అని సమస్య పులుముడుగా తయారై, అన్ని రాజకీయ పార్టీలకూ చేతినిండా పని కల్పించింది; ఉద్రేకాలను పెంచింది. నిదానంగా — అవగాహనాద్వేషరహితంగా— అలోచించే స్థితిలో ఎవరూ లేరు.

అలా అలోచించడంఎవరికీ యిష్టంలేదనడం ఎక్కువ సమంజసం. ఎందుకాలోచించాలి? జనరల్ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో బ్రహ్మాండమైన సమస్య లభించింది ఎందుకు విడిచిపెట్టాలి.

అందులోనూ-అమృతరావుగారి నిరాహారదీక్ష రసాభాస పాలైంది ఆయనపట్లఅభిమానానికి బదులు అపంతృప్తి, ఆగ్రహం చెలరేగాయి. ప్రాయోపవేశదీక్షకు కూర్చున్న వ్యక్తికి చివరకు పోలీసు సంరక్షణ అవసరమవడం మన రాజకీయాల వింతలలో ఒకటి.

బహుశా అందుకేకాబోలు ఆయన ప్రాయోపవేశాన్ని తిరిగి ప్రారంభిస్తానని అంటున్నారు. తన ఉద్దేశాన్ని తెలియచేస్తూ, ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీకి టెలిగ్రామ్ పంపించారట ఈసారి ప్రాయోపవేశస్థలాన్ని ఢిల్లీకి ఫిరాయిస్తారట రంగస్థలాన్ని మార్చడానికి ఆయన కేవో కారణాలు ఉండవచ్చు. సత్యాగ్రహుల మనస్సులు, ఆధ్యాత్మికమైన అంచనాలు నిగూఢమైనవి. సాధారణులు వాటిని అర్థం చేసుకోవడం అసాధ్యం.

ఇంతకూ అది నిర్ణయం కాదు అందులో హానిపాడు ఉన్నది రాష్ట్రముఖ్యమంత్రికి యిచ్చిన హామీని ప్రధాని అమలు జరపకపోతే అప్పుడు రెండవ ప్రాయోపవేశప్రవక్తి వస్తుంది. అనగా విషయం అంత సులభంగా తేలదు. రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధాని — ఉభయుల సమాలోచనల సారాంశాన్ని ఉభయులూ కలిసి స్పష్టీకరించాలి ఇవన్నీ ఒకపట్టాన తేలే విషయాలు కావు ప్రధానిని కలుసుకోవడానికిఅమృతరావు గారు స్వరలో ఢిల్లీవెళ్లారట ప్రధాని యిచ్చే సమాధానాన్ని ముందుగా ఊహించడం ఎవరితరం?

ఢిల్లీ కడుదూరం; అక్కడి రాజకీయవాతావరణం వేరే రకంగా ఉంటుంది.

ఈలోపుగా మహారాష్ట్రంలో మరికొన్ని సమ్మేళనాలు జరుగుతున్నాయి. కేంద్ర వైఖరికి నిరసనగా శాసనసభ సభ్యత్వానికూ, పార్లమెంటు సభ్యత్వాలకూ రాజీనామా చేయవలసిందని రాష్ట్రంలోని అతివాద, మితవాద కమ్యూనిస్టుపార్టీలు తమ సభ్యులను ఆదేశించాయి. వాళ్లు తలుచుకుంటే తమ నిర్ణయాన్ని చకచకా అమలులో పెట్టగలరు

కేంద్ర వైఖరి మారకపోతే తానుకూడా రాజీనామా చేయడానికి సంకల్పించినట్లు మాన్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రకటించారు. ఐతే కేంద్రానికిఆయన యివ్వదలుచుకున్న గడువు ఎంతో అసేది స్పష్టంచేయలేదు. అది ఎంతైనా కావచ్చునా?

ఇప్పటి సభ్యుల సభ్యత్వ కాలం మహాఅయితే మూడున్నర మాసాలుంది. జనరల్ ఎన్నికల ప్రచార సన్నాహం అప్పుడే ప్రారంభమైనదికదా!

అఖిలపక్ష కార్యాచరణ సమితి (అనగా ప్రతిపక్షాలకు చెందినది) రేపువిజయవాడలో సమావేశమై ముందు కార్యక్రమాన్ని నిర్ణయిస్తుందట! (అందులో స్వతంత్రపార్టీ సభ్యులు ఉన్నారా? ఉక్కు ఫ్యాక్టరీవంటి "తుక్కు" విషయాలను విడవాడాలని రాజాజీ ఆదేశించారుగదా!)

ఇంతగొడవ జరుగుతూంటే అధికారపార్టీ నిశ్చేష్టంగా ఉండిపోవడం సాధ్యమా? అందుకొరకే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశం రేపు హైదరాబాదులో సమావేశం కాబోతున్నది. వారేకాక, కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు జిల్లాపరిషత్‌లఅధ్యక్షులు పార్టీ ప్రముఖులు, ఆసమావేశంలో పాల్గొంటారు. పరిస్థితిని సమీక్షించి తమ కర్తవ్యాన్ని స్థూలంగా నిర్ణయించుకుంటారు. పార్టీలో రెండు ముఠాలున్నాయి కాబట్టి వేర్వేరు సూచనలు రావచ్చును.

మొత్తం మీద దృశ్యం పులుముడుగా ఉంది ఒక్కసారిగా రాజకీయ రంగమధనం ప్రారంభమైంది, కెరటాలు ఉవ్వెత్తుగా లేస్తున్నాయి, సంవత్సరం క్రితమైతే యింతగొడవ జరిగేది కాదు; జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నాయనేసరికి, "ఉక్కు ఫ్యాక్టరీ" అనే మోహినీదేవత అన్ని రాజకీయ వర్గాలనూ కిరుస్తున్నది. చెప్పుకోవడానికి అన్నీ అఖిల భారత పార్టీలే! రాష్ట్ర ప్రయోజనాల దృష్టికు వచ్చేసరికి కుమ్ములాటలు తప్పవు. జాతీయ ప్రజాస్వామ్యపు ముఖారవిందం యింత అందంగా ఉంది!

"ఇరాన్‌లో పాకిస్తాన్ విమానస్థావరం గురించి ప్రభుత్వానికి తెలియదు"

లోక్‌సభలో మంత్రి దినేశ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 7 (పి.టి.ఐ) పాకిస్తాను తన యుద్ధ విమానాలకై వినియోగించుకోవడానికై ఇరాన్‌లో ఒక విమానాశ్రయంలో సౌకర్యాలు కల్పించిన విషయంలో భారత ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని విదేశాంగశాఖ స్టేట్ మంత్రి దినేశ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఇరానులోగల భారత రాయబార కార్యాలయం ద్వారా ఈ విషయము కనుక్కుంటేనాయని శ్రీమతి సావిత్రి నిగమ్ అడిగిన ప్రశ్నకు శ్రీ దినేశ్ సింగ్ సమాధానమిచ్చారు

తమ కార్యకలాపాలగురించి ఇతరులు హితబోధ చేయాల్సిన అవసరం లేదని ఇరానువాయక లోకసభ చెప్పవలసినదని భారత ప్రభుత్వం గమనించినదా అని శ్రీ హేమ్‌కారుకూ ప్రశ్నించారు

ఇరాన్ ప్రభుత్వం తన కార్యకలాపాలను గురించి వ్యవహరిస్తున్నదని అయితే నేడే కాదు సమస్యవస్తే తనిఖీయం ఇరాన్ ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావలసిన బాధ్యత భారత ప్రభుత్వానిదేనని శ్రీ దినేశ్ సింగ్ సమాధానమిచ్చారు.

ఉక్కుఫ్యాక్టరీకై నగర విద్యార్థుల ఆందోళన

సికింద్రాబాద్, నవంబరు 7 (ఎ.ఎన్.ఎస్.)

సికింద్రాబాద్ నుండి అఫ్జల్‌గంజ్ వెడుతున్న ఒక సిటీబస్సును కొంతమంది విద్యార్థులు నెహ్రూ సర్కిల్‌లోని ఒక హోటల్ వద్ద ఆపి పారిశ్రామిక శిక్షణ కేంద్రం వరకు తమను తీసుకు వెళ్ళవలసినదిగా డ్రైవరును వత్తిడి చేసారు. "మాకు ఉక్కు కర్మాగారం కావాలి" అంటూ విద్యార్థులు నినాదాలుచేసారు. ప్రయాణీకులనుండి వారు చందాలు వసూలు చేసారు. బి.టి.ఆర్ వద్ద విద్యార్థులు దిగి పోయిన తరువాత బస్ ముందుకు వెళ్ళిపోయినది.

కాకినాడకు సైనిక పటాలం రాక

20వరకు విద్యాసంస్థలమూసివేత

కాకినాడ నవంబర్ 7 పిటిఐ

కాంతిభద్రతలను పరిరక్షించడానికి ప్రజలకు రక్షణ కల్పించడానికి కృషి చేయు పోలీసుదళాలకు తోడ్పడడానికై ఒక సైనిక పటాలం నిన్న ఇక్కడికి చేరింది. ఈ పటాలంలోని కొన్ని దళాలను రాజమండ్రికి పంపారు

ఈనెల 20వ తేదీవరకు విద్యాసంస్థలను మూసివేయవలసిందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరీ ముందు జాగ్రత్త చర్యగా నిన్న ఉత్తర్వులుజారీ చేసారు.

నిన్న మండపేటలోని పోస్టాఫీసును ఉద్రిక్తులైన ప్రజా సమూహం దగ్ధంచేసినట్లు సమాచారం అందింది. ఈ సంఘటన మినహాయిస్తే జిల్లాలోని పరిస్థితి నిన్న ప్రశాంతంగానే ఉన్నట్లు తెలుస్తున్నది

పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ దేవిశెట్టి చలపతిరావు మున్సిపల్ కౌన్సిల్ లోని తన సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించే విషయంలో కేంద్ర ప్రభుత్వం అవలంబించిన వైఖరికి నిరసనగా ఆయన తుదకు రాజీనామా చేశారు.

కర్నూలు జిల్లా కంపౌండర్ల సంఘ సమావేశం

కర్నూలు నవంబరు 7

కర్నూలు జిల్లా కంపౌండర్ల సంఘ వార్షిక సర్వసభ్య సమావేశం గత నెల 29 వ తేదీ ఇక్కడ ఎన్.జి.ఓ. హాలు సమావేశాలయంలో జరిగింది. జనరల్ సెక్రటరీ శ్రీ ఎం. రామరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు

కర్నూలు జనరల్ ఆస్పత్రి అర్.ఎం.ఓ. డాక్టర్ ఎం.వి. గౌడ సమావేశాన్ని ప్రారంభిస్తూ, వైద్య రంగములో కంపౌండర్ల స్థానం ముఖ్యమైనదని అన్నారు. కంపౌండర్ల సర్వీసు సమస్యలను తక్షణం మెరుగుపరచాలని కూడా ఆయన చెప్పారు. కంపౌండర్ అనే పేరుకు బదులుగా "ఫార్మసిస్" అని వ్యవహరించాలన్న ప్రతిపాదనను బలపరచారు.

కాస్త్రీ సమాజ ఉపాధ్యక్షుడు శ్రీ పి. ఎస్. అచార్య తన ప్రసంగంలో, కంపౌండర్ల సమస్యలు, కష్టనష్టాలను వివరించి, వారి కోర్కెలను వెంటనే అమోదించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాస్త్రీ సంఘం సంఘ కార్యదర్శి శ్రీ వి. రామారావు సంఘ కార్యకలాపాలను వివరించారు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వీరభద్రయ్య. ఇతరులు మాటాడారు.

కర్నూలు మిడ్‌వైఫ్ అస్పత్రి మాజీ కంపౌండరు జిల్లా సంఘ ఉపాధ్యక్షుడు అయిన శ్రీ ఎస్. రామబాబు మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సమావేశంలో తీర్మానం ఆమోదించారు.

శ్రీ వీరభద్రయ్య వందన సమర్పణ చేశారు

నగరంలో అమెరికా సామాజిక పథక నిపుణుని కార్యక్రమం

హైదరాబాద్, నవంబర్ 7

అమెరికాలో కాన్సాస్ యూనివర్సిటీ కాలేజీ పాఠశాస్త్ర హెలరీ గ్రాడ్యుయేటు స్కూలులో సామాజిక పథక నిపుణుడు డాక్టరు కాండిస్ ఎల్ కెర్నిర్డ్ వచ్చే వారం హైదరాబాదు వస్తున్నారు

ఆయన ఈ నెలలో రాజస్థాన్ యూనివర్శిటీలో సామాజిక సమస్యల పరిష్కారంలో శాస్త్రవిద్యాలయాల ఇతోధిక భూమిక" అనే విషయం మీద జరుగనున్న విద్యాగోష్ఠిలో పాల్గొనడానికి ఇండియా వచ్చారు ఈ నెల 9వ తేదీన లోకాయి నుంచి హైదరాబాదు వస్తారు.

హైదరాబాద్‌లో ఆయన 10 వ తేదీన ఉదయం 11-30 గంటలకు హైదరాబాదు నగర పథకం (మెట్రోపాలిటన్ ప్లానింగు) సభ్యులను కలుసుకొంటారు ఆ తరువాత మధ్యాహ్నం నేరేడుమెట్ విద్యాలయానికి వెళ్ళి ఉపాధ్యాయులు విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతారు.

ముసుగోడు చేనేత సహకార సంఘ సమావేశం

ముసుగోడు, నవంబర్ 7

నల్గొండజిల్లా ముసుగోడు చేనేత సహకారసంఘ అసాధారణ సమావేశం గత నెల 31వ తేదీ శ్రీ కె. గం బుర్రయ్య అధ్యక్షతన జరిగింది. స్థానిక సహకార యతిరాజమిత్ర అధ్యక్షుడు శ్రీ కంచర్ల రామకృష్ణారెడ్డి సభను ప్రారంభించారు.

కల్వకుర్తి పంచాయతీకి రెడ్‌క్రాస్ సొసైటీ పాలకేంద్రాలు మంజూరు

మహబూబ్‌నగర్, నవంబర్ 7

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కల్వకుర్తి పంచాయతీ సమితికి 10 పాల సరఫరా కేంద్రాలు మంజూరు చేశారు. ఈ విరాళంలో 116 మంది పసిపిల్లలు, బాలెంత స్త్రీలతో పాటు ప్రయోజనం పొందుతున్నారు. ఈ కేంద్రాలలో యోడ్డు బటాణీలు, పాలు పాడకం వార్లకు పంపిణీ చేస్తున్నారు.

భారత-అమెరికా విద్యాసంస్థకై ప్రత్యేకించిన నిధులు వ్యవసాయరుణాలకుమళ్లింపు

వాషింగ్‌టన్ నిర్ణయం గురించి కేంద్ర ప్రభుత్వానికి తెలియదని వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 7 పిటిఐ

భారత అమెరికా విద్యాసంస్థ కోసం ప్రత్యేకించిన పి.యల్. 480 నిధులను వ్యవసాయ పథకాలకు రుణంగా ఇవ్వాలని అమెరికా యోచిస్తున్న విషయం కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు తెలియదని అధికార వర్గాలవారు చెబుతున్నారు.

దేశంలో విద్యావిస్తృతికి వృద్ధికి ఉపయోగపడే విధంగా భారత-అమెరికా విద్యా సంస్థ మరుపొందించడానికై కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ప్రయత్నిస్తున్నది

మహబూబ్‌నగర్‌లో విద్యార్థులకు పత్రృత్వ పోటీలు

ఉత్తీర్ణులకు బహుమతుల పంపిణీ

మహబూబ్‌నగర్, నవంబర్ 7

"విద్యార్థుల అనాదృతికి కారణం-దీని నివారణ మార్గం" అనే విషయంపై ఇక్కడి స్థానిక కళాశాలల, ఉన్నతపాఠశాలల విద్యార్థులకు జరిగిన వక్తృత్వ పోటీలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి శాంతి అతంటు, ఈనెల 3వతేదీన బహుమతులు పంచిపెట్టారు. 1వ తేదీన ఇక్కడ జరిగిన వక్తృత్వ పోటీలలో 11 మంది కళాశాల విద్యార్థులు 12 మంది ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీర్ణులైన ఉత్తమ విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సభకు, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. ఎల్. హుమ్రూర్ అధ్యక్షత వహించారు

మహబూబ్ నగర్‌లో నవంబరు 12వ తేదీలో జరిగే ప్రజాశాస్త్ర సదస్సు ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలు. జిల్లా [illegible] అధ్యక్షత వహించారు

తపాల సిబ్బంది జీతాల నిరాకరణ

హైదరాబాద్, నవంబర్ 7

కర్నూలు పోస్టల్ మూసరించెంటెట్ అనుసరిస్తున్నట్లు యూనియన్ వ్యతిరేక విధానాల పట్ల న్యూఢిల్లీలోని తంతి-తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ పరోక్షనిరాకరణ వైఖరిపట్ల నిరసనగా అఖిలభారత తంతి-తపాలా సిబ్బంది యూనియన్ మూడవ తరగతి ఆంధ్ర సర్కిల్ సభ్యులు, నవంబర్ 1 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జీతాలు తినుకోవడం నిరాకరించడం ద్వారా నేతబాల సమ్మె జరిపారు పైన పేర్కొనిన కర్నూల్ పోస్టల్ మూసరించెంటెట్ మెంటలో జరిపితీరాలని, ఆయన జరిపిన చర్యలపై దర్యాప్తు జరిపించాలని యూనియన్ కోరిందని తపాలా సిబ్బంది యూనియన్ ఆంధ్రసర్కిల్ కార్యదర్శి శ్రీ టి జయరాజ్ తెలియజేస్తున్నారు.

తపాలా సిబ్బంది పట్ల పాటిస్తూ ప్రకటిస్తూ పెలిఫోన్ ఇంజనీరింగ్ మూడవ తరగతి సిబ్బంది యావన్మంది లైన సిబ్బంది జాబుగవతరగతి సిబ్బంది హోమ్‌మన్‌లో ఆదివారం సంఘీభావ నిరసన తెలిపారు. నవంబర్ 1వతేదీ జీతాలు నిరాకరించారు

ఆంధ్ర సర్కిల్ తపాల సిబ్బంది యూనియన్, ప్రస్తుత ఆందోళనోద్యమంలో స్థితియమట్టంగా ఈనెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అందరు జాంచా పెట్టరీలు సర్కిల్ యూనియన్ కార్యవర్గ సభ్యులు నిరాహారదీక్షను జరపాలని మొట్ట మొదట [illegible] లో విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ సర్వాటుకు కొనసాగుతున్న తీవ్ర ఆందోళనల దృష్ట్యా ఈ నిర్ణయాన్ని డిసెంబర్ 2వతేదీకి వాయిదా వేశారు.

కోర్టులలో పంచాయతీరాజ్ దినం

ఎల్లారెడ్డి, నవంబరు 7

ఎల్లారెడ్డి తాలూకా కోర్టులు గ్రామములోని [illegible] న్యాయాలయము నందు ఈనెల 1వ తేదీన పంచాయతీరాజ్ దినం సందర్భ గా జాతీయ సమైక్యతను ఉపాధ్యక్షుడు శ్రీ రామగౌడు అవిష్కరించారు

ఈకార్యక్రమములో సర్కిల్ శ్రీ కేశవరావు శ్రీ గోవిందరావు పట్వారి మహమ్మద్ గులామ్‌అలి మొదలగువారు పాల్గొన్నారు

అధ్యక్షుడు శ్రీ మురళీధర్ కార్యదర్శి శ్రీ పి. వెంకట నారాయణ మరియు [illegible] డబ్బు కుక్ మల్ హుప్పేవ ప్రసంగించారు. కార్యదర్శి వందన సమర్పణ చేశారు. ప్రజలందరు కలిసి 100 గజములు రోడ్డు శ్రమదానముగా నిర్మించారు

అలహాబాద్ విశ్వవిద్యాలయానికి పెరిగిన నిధులు

అలహాబాద్ నవంబర్ 7 యు ఎన్ ఐ

దీపావళి సెలవులకు పురస్కరించుకొని అలహాబాద్ విశ్వవిద్యాలయాన్ని కేటి నుండి నిరవధికంగా మూసివేసిన [illegible] ఎన్నికల ద్వారా ఎలియబడిన విశ్వవిద్యాలయాన్ని తిరిగి [illegible] తెరిచేది వివరాలలో ప్రకటిస్తామని [illegible] ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజావాణి

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనావశ్యకత

ఆర్యా!

ఎదన ఉక్కు కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించాలా అని ఆలోచించి చివరకు ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందాన్ని యీ విషయ పరిష్కార సూచన లివ్వడానికి కేంద్ర ప్రభుత్వం నియమించింది. వారు పలు చోట్ల తిరిగి, పరిశీలించి తుదకు విశాఖపట్టణమే యిందుకు మిగతా చోటన్నన్నీ కాగా తగినదని నిర్ణయించి తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు కాని మన ప్రభుత్వపు వేట బొరడీ చూస్తే వారి అభిప్రాయాన్ని నిలిపేసినట్లుంది. తత్ఫలితంగా యీ విషయంలో సంతృప్తి పడక మరొక మంత్రివర్గ ఉపసంఘాన్ని యీ విషయ పరిశీలనకు నియమించి ది ఇందులో కేంద్ర ప్రభుత్వపు అభిప్రాయ మేమిటో ప్రజలకు అర్థం కావడం లేదు

విశాఖపట్టణంలో భారీ యెత్తున ఉక్కు కర్మాగారస్థాపనకు కావలసిన సహజ సౌకర్యాలన్నీ వున్నాయి. ఇదే ఆంగ్లో - అమెరికన్ నిపుణుల బృందం వారి అభిప్రాయంకూడా. కాని మన దేశ పరిస్థితులుకూడా తెలియని కేంద్ర ప్రభుత్వపు అభిప్రాయం ఎవరి కర్థమౌతుంది? ఇందులో అంతరార్థం ఏటా అభివ్యక్తమవుతుంది? పారిశ్రామికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారస్థాపన భారీ ఊపులో అసహజము. అవసరము, అనర్థదాయకమేమో!?

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రమును పట్ల చూపుతున్న చిన్నచూపు నిరాకృత్యవైఖరి పాలకి ప్రవర్తన ఏమీ మంచివంగా లేదు. ఆంధ్రప్రజలు దేశభక్తి మానులు దేశపురోగతి కాంక్షులు అన్న విషయం ప్రభుత్వం చిన్నబోయిన దేమోగాప్రాతంత్ర్యమొచ్చియిన్నేండ్లైనా మూడు పంచవర్ష ప్రణాళికలు దాటిపోయినా ఆంధ్రరాష్ట్రంలో యింకనరకు పారిశ్రామికరంగంలో సాధించిన పురోభివృద్ధి శూన్యం.

అవకాశం ఉన్న ఉక్కుఫ్యాక్టరీని స్థాపించేందుకు కూడా [illegible] లేదు పేట కేంద్ర ప్రభుత్వధోరణి చూస్తుంటే ఆంధ్రరాష్ట్ర పురోభివృద్ధిని నిరోధించేందుకు కాంగ్రెస్ కుట్రలా ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తుంది ఇన్ని రోజులు గుట్టుగా పెట్టుకు వస్తున్న ప్రభుత్వం యీ విషయంలో వక్రంగా ఆలోచించ. ప్రజలలో ఆందోళనకు అంకురమిచ్చి తమ బలహీనతను ప్రకటించి తద్వారా ప్రతిపక్షాలు ఆ బలహీనతను తమ స్వార్థానికి ఉపయోగించుకోవేందుకు కాపు లేకుండా చేసికొనడం ముఖ్యంగా ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వ రక్షణ కర్తవ్యం. ఇప్పటికే అంతర్జాతీయ పరిస్థితులతో సతమతమవుతున్న ప్రభుత్వం తమ చిత్తప్రవర్తనచే ప్రతిపక్షాల స్వార్థ ప్రయోజనాలకు మరింత అనుకూలంగా ప్రవర్తించ బూనడం శ్రేయోదాయకం కాదు. ప్రతిదానికీ ప్రతిపక్షాల వారిని నిందించి లాభంలేదు వారి ఉద్యమాలకు అవకాశమియ్యని విధంగా తమ కార్యాచరణ పద్ధతులను త్వరిత గతినిర్మించుకోదిగుకోవలసిన కనీస కార్యత ప్రభుత్వంపై ఉంది

కనుక ప్రభుత్వం యుక్రాయుక్తాన్ని ఆలోచించి సర్వవిధ సమంజసమూ, సర్వ ప్రజల యోగ్యతాన్నిగుర్తించిన ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్టణంలో వెల కొల్పడానికి సత్వర నిర్ణయంచేయాలని కోరుతున్నాను,

కర్నూలు "జాఫరలీ"

* * * *

సిటీబస్ రూట్లలో పన్నెండ్ల మార్పు

ఆర్యా!

కొంతకాలము క్రిందట ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ వారు నగరంలో బస్సు రేటును పెంచడానికి నిర్ణయించారు. కాని తీవ్రమైన ప్రజావ్యతిరేకత వల్ల అప్పటికి ఆ ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నారు

అర్టిసి అధికారులు మరో మార్గాన్ని అనుసరించి అప్పటి రేట్ల హెచ్చింపు ప్రతిపాదనను అమలుజరుపుతున్నారు. నగరంలోని పెద్దరూట్లలో అక్కడక్కడ కొన్ని కాలాల వ్యవధినిమ్ము ధరలను పెంచుతున్నారు దీని వలన ఎవరికీ వారు ఎప్పటికప్పుడే పొనీలెమ్మని ఊరుకోవడం జరుగుతున్నది. వారు తెలిసినంతవరకు సికింద్రాబాదు నుండి ఉత్తరలాలాగూడ మధ్యలో కోఠీమధ్యలోను యూనివర్సిటీ మధ్యలోను ఒక్కటి [illegible] వారు ఈ మార్పులు ఒకదానికొకటి సంబంధ మావుములో జరిగినవి ఈ మార్పుల వల్ల టిక్కెట్టు ధరలలో కేవలము పెరిగినవి ఉదాహరణకు సికింద్రాబాదునుండి ఉత్తరలాలాగూడా మధ్యలో కోఠీకి, కోఠీ నుండి విద్యానగరానికి ఇంతకు ముందున్న 10 పై 12 పైసలు టిక్కెట్టు వరుసగా 15 పై 18 పైసలుగా మారినవి మనకు తెలియని పెద్దరూట్లలోకూడా యీ విధంగా ధరలు పెంచినట్టు తెలుస్తున్నది.

ఈ నిర్ణయాలు కార్పొరేషనువారు ప్రజలను మోసపుచ్చియైనా ఆమోదాన చేయవలెనను దృష్టిలో మన్నట్టు తెలుస్తున్నది కొత్తరూటు ప్రారంభమున్నగు అంశములను గూర్చి పత్రికలలో ప్రకటించినట్లు ఈ ధరల పెంపుదలను గూర్చిమాత్రం ప్రకటించకపోవడం గమనార్హం.

ఇట్టివరసీతులలో పబ్లిక్ ప్రయాణీకులగమ్యమొక్కటే దొర్నుడి కార్పొరేషనువారి ఉదుర్వర్తనలకు నిరసనట్టవలసిన అవసరమెంతైనా వున్నది

భాగవతము రామారావు

హైదరాబాద్:

* * * *

నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలి

ఆర్యా!

నాగార్జునసాగర్ కు విడుదలు ఆందకపోవటంవల్ల సుమారు 15 వేల మంది కార్మికులు, మరి కొంతమంది ఎగ్జిక్యూటివ్ సిబ్బందిని తగ్గించారనే కనీసం ఉద్యోగరూపంలో నిధులను సేకరించవలసివచ్చినప్పుడు మాత్రం కేంద్రం రక్షణచర్యలను గైకొనలేక పోతున్నది. ఇతర దేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనటానికి ప్రతిసంవత్సరం కేంద్రం మూడుమంచి బాబువందల కోట్లరూపాయలను వెచ్చిస్తున్నది. దేశంలోవున్న లోటులో సగభాగాన్ని తీర్చేటటువంటి 'నాగార్జునసాగర్' కు మాత్రం నిధులను సేకరించటంలో కేంద్రం వెనుకాడుతున్నది.

కేంద్రప్రభ

లోక్‌సభనుండి 10 రోజులపాటు స్వామి రామేశ్వరానంద్ బహిష్కరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7 (యు. ఎన్ ఐ)

అనవసరమ సభ్యుడు స్వామి రామేశ్వరానంద సభనుండి వెళ్ళిపోవడానికి నిరాకరించినందువల్ల స్పీకర్ శ్రీ హనుమంతయ్య నేడు లోక్‌సభ సమావేశాన్ని అరగంటపాటు వాయిదా వేశారు.

గోవధ నిషేధం సమస్య గురించి స్పీకరు అనుమతి లేకుండానే స్వామి రామేశ్వరానంద సభలో మాట్లాడబోగా దీంచి 10 రోజులపాటు ఆయనను సభనుండి బహిష్కరించారు. ఆ తర్వాత బయటికి వెళ్ళిపోవడానికి ఆయన నిరాకరించినందున స్పీకర్ సమావేశాన్ని వాయిదా వేయవలసి వచ్చింది.

రామేశ్వరానంద్ నుబహిష్కరిస్తున్న తీర్మానాన్ని సభా నాయకుడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అయిన శ్రీ సత్యనారాయణ సిన్హా ప్రవేశపెట్టారు. లోక్‌సభ ప్రస్తుత సమావేశం ముగిసేవరకు సభ్యుడిని బహిష్కరిస్తున్నట్లు తీర్మానంలో వున్నది. ఈ దీక్షను 10 రోజులకు తగ్గించాలని ప్రతిపక్ష సభ్యులు సభానాయకునిపై ఒత్తిడి తెచ్చారు.

సభ్యుని ప్రవర్తనపట్ల జనసంఘ నాయకుని అసమ్మతి

తమ పార్టీకి చెందిన ఒక సభ్యుడు సభాపతి ఆజ్ఞలనుఉల్లంఘించడంపట్ల జనసంఘం పార్లమెంటరీ వర్గ నాయకుడు యం. ఎస్. అణివేది అసమ్మతిని ప్రకటించారు. సభ నుండి తామె వెళ్ళిపోతున్నామని ప్రకటించి ఆయన బయటకు వెళ్ళగా జనసంఘ సభ్యులంతా కూడా బయటికి వెళ్ళిపోయారు. స్వామి రామేశ్వరానందను కూడా వెంటరమ్మని వారు కోరారు. కాని ఆయన సభలోనుండి కదలలేదు.

విమలాదేవిని సభ నుండి పంపివేత

అంతకుముందు మితవాద కమ్యూనిస్టులు శ్రీమతి విరమాదేవిని విమలాదేవి ఆంధ్రప్రదేశ్‌లో అల్లర్లను రెచ్చగొడుతున్నారని ప్రవర్తించడానికి యత్నించగా స్పీకర్ ఆమెను బయటకు వెళ్ళిపోవలసిందిగా ఆదేశించారు.

మాట్లాడుతున్నప్పుడు తత్వాతకూడా ఆమె మాట్లాడడం మానకపోవడంవల్ల స్పీకర్ ఆమెను వెళ్ళిపోవలసిందిగా ఆదేశించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఒక సభ్యుడిని పంపివేయవలసి వచ్చిందని ఈ శోభాయమానమైన సభ్యుడు తన ప్రవర్తనతో తెలియజేశారని స్పీకరు వ్యాఖ్యానించారు. అతర్వాత ప్రశ్నోత్తరాలు ఆంధ్రలను రెచ్చగొట్టడంగురించి ఆమె సభనుండి వెళ్ళిపోయినట్టు వర్తమానం అందింది.

ఆంతలోనే స్వామి రామేశ్వరానంద్ మాట్లాడుతూ దేశంలోని అన్ని మూలలనుండి ఇవన్ ఢిల్లీకి వస్తున్నారని, వారిని తమతోకూడానికి సభ్యులకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సభను వాయిదా వేయాలని ఆయన కోరారు.

గోహత్యను నిషేధించాలనికోరుతూ పార్లమెంటుఎదుట ప్రదర్శనలు జరుపుతున్నవారు ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన అలా అన్నారు.

సభాకార్యక్రమాన్ని ఈ విధంగా అంతరాయపరచినట్లయితే సభనుండి పంపివేయవలసి వస్తుందని స్పీకరు సభ్యుణ్ని హెచ్చరించారు. కాని ఆయన వినలేదు. తర్వాత స్పీకరు సభ్యుడిని బయటికి వెళ్ళిపొమ్మన్నాడు. తర్వాత సభా కార్యక్రమం తెల్పారు. అప్పుడు ఎస్. ఎం. బనర్జీ యు.ఎం. ఆవేదిని ఈతన్ చాలా కఠినంగా ఉందన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీశారు.

మితవాదులతో ఎన్నికల సర్దుబాట్లు కుదిరే అవకాశాలు శూన్యం'

రాష్ట్ర పరిస్థితిపై సుందరయ్య ప్రకటన

హైదరాబాద్, నవంబరు 7 (యు. ఎన్. ఐ)

రాబోవు ఎన్నికలలో తమ పార్టీ 70 అసెంబ్లీ స్థానాలకూ, 70 లోక్ సభ స్థానాలకూ పోటీ చేస్తుందని అతివాద కమ్యూనిస్టుపార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడు ఇక్కడ విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ బెంగాల్ రాష్ట్రాలలో కామన్ సభల మధ్య ఎన్నికల సర్దుబాట్లపై అంగీకారం కుదిరే అవకాశాలు లేవని ఆయన చెప్పారు. మితవాద కమ్యూనిస్టులు తమకు ఎక్కువ సీట్లు ఇవ్వడానికి సిద్ధపడ్డారని ఆయన తెలిపారు. వారితో ఎన్నికల అవగాహన కుదిరితే ఆ విషయం తెలియజేస్తామని ఆయన అన్నారు.

1962లో భారత చైనా యుద్ధం తర్వాత కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలిపోయిన తర్వాత మొదటిసారి జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ ఎన్ని స్థానాలు సంపాదించగలదనే విషయం ఆసక్తికరమైనదిగా పరిశీలకులు భావిస్తున్నారు.

సూర్యాపేటలో గాంధీ ప్రకృతి చికిత్సాలయం

సూర్యాపేట నవంబర్ 7

గాంధీ ప్రకృతి చికిత్సాలయం స్థానిక పేదల పోషణాహార సర్వోదయ మండలి హైదరాబాద్ కిరిటి నవత్సరం అక్టోబర్ 2వ తేదీన సూర్యాపేటలో వెలసిల్లబడింది. ప్రకృతి చికిత్సలో పేరుగాంచిన డాక్టర్ బి. వెంకటరావు వారి నిధిమంజీ ఈ కృషిని పోషిస్తూ డాక్టరు శ్రీ హరిబాబ్‌ను ఇక్కడి వైద్యశాలకు నియోగించి ప్రకృతి వైద్యం ఈ ప్రాంతాలలో సమాజాభివృద్ధి తోడ్పడానికి మన్నికైన పునాదులు వేశారు.

ప్రస్తుతం ఈ హాస్పిటల్ ఒక అద్దె ఇంటిలో వెలసిల్లబడింది. పది పడకలు అమర్చడానికి వీలుగా ఒక పెద్దదాన్ని నిర్మించడానికి కృషి జరుగుతుంది. స్థానిక ప్రజల అదరణ పోషణాహారంతో ఈ కృషి త్వరలో ఫలప్రదమౌతుంది.

ఈ హాస్పిటల్ కు గాంధీ స్మారక నిధి కిరిటి నవత్సరం వెయ్యిరూపాయలు మంజూరు చేశారు. దేశీయ, ఔషధములు, చికిత్సా పరికరములు మొదలైన వాటి నిమిత్తం గ్రామస్థులు 800 రూపాయలు విరాళం ఇచ్చారు.

గ్రామ ప్రాంతాలలో వ్యాధులు ప్రబలకుండానికి ప్రధానమైన కారణాలు అన్వేషించి వాటిని తొలగించే నిమిత్తం, ఇక్కడికి 5 మైళ్ళు దూరంలో ఉన్న అన్ని గ్రామాలలో సమాజ పరిస్థితులను ప్రజలు ఆర్థిక సామాజిక పరిస్థితులను, వారి జీవన విధానాలు పరిశీలించాలని ఈ సంస్థ నిర్ణయించింది. ప్రజానీకానికి ఆరోగ్య విధులను బోధించడానికి సంస్థ పరిశోధనాత్మకంగా కృషి చేస్తుంది.

ప్రస్తుతం ఈ హాస్పిటల్‌లోనే వుండి చికిత్స పొందడానికి తీసుకు రోగులకు మాత్రం అవకాశం ఉన్నది. బయటి రోగులు పలువురు ఇక్కడ చికిత్సపొందుతున్నారు. పరిసరాలలోని గాంధినగర్, పిల్లలమర్రి, రాయనగూడ, కేసుముల, వేములు, రామన్నగూడెం, చందనపట్ల, పాలమర్రి, వెలుగుపల్లి, ఇనుగూరు, మిర్యాల తిమ్మాపురం, రాయలపురం మొదలైన పక్కన గ్రామాల ప్రజలకు అందుబాటులోనున్న కేంద్ర పట్టణంలో వెలసిల్లబడినటి ఈ ప్రకృతి చికిత్సాలయం గ్రామప్రజలకు యెక్కువ ప్రయోజనకరంగా ఉన్నది.

ఇటలీ వరదలలో 123 మంది మరణం

రోమ్ నవంబర్ 7 (రాయిటర్)

ఇటలీలో విపరీతమైన వరదలు వచ్చి 123 మంది మరణించారు.

గోవధ నిషేధానికై భోపాల్‌లో హర్తాల్

భోపాల్ నవంబర్ 7 (పి టి ఐ)

గోవధ నిషేధించకోరుతూ నగరంలోని వివిధ ప్రాంతాలలో దుకాణాలు మూతపడ్డాయి. బస్సులు తదితర వాహనాలు మామూలుగానే నడుస్తున్నవి.

భోపాల్ అఖిలపక్ష గోరక్షా సమితి అధ్వర్యాన్న గత రాత్రి జరిగిన సమావేశం గైకొన్న నిర్ణయం దృష్ట్యా నేడు ఇక్కడ హర్తాల్ జరిగింది.

ఇద్దరు సభ్యుల మృతికి రాజ్యసభ సంతాపం

న్యూఢిల్లీ, నవంబర్ 7 (యు. ఎన్. ఐ)

రాజ్యసభ సభ్యులైన శ్రీమతి జి. పార్వతీపారది, మౌలానా సాయబులా మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ నేడు రాజ్యసభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.

శ్రీమతి జి. పార్వతీపారది విద్యాభివృద్ధి కృషికి తమ జీవితాన్ని అంకితం చేసికొన్నారని సభాధ్యక్షుడు డాక్టర్ జాకీర్ హుసేన్ అభివర్ణించారు. ఆమె రాజ్యసభలో యెక్కువ మాట్లాడకపోయినప్పటికీ వ్యవహారాలపట్ల డాక్టర్ జాకీర్ హుసేన్ తెలిపారు.

మౌలానా సాయబులా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనిన తొలిస్వాతంత్ర్య యోధులలో ఒకరు. ఆయన సౌమ్యవర్తన, వినమ్రత గణన కెక్కినవి.

చైనా సాంస్కృతిక విప్లవం తిరోగమన విధాన విజృంభణకు నిదర్శనం

స్పానిష్ కమ్యూనిస్ట్ పార్టీ చైర్మన్ శ్రీమతి డోలారిస్ ఇబారురి ఖండన

మాస్కో నవంబర్ 7 (పిటిఐ)

చైనాలో సాగుతున్న "శ్రామికవర్గ సాంస్కృతిక విప్లవం" పోషణలిస్ట సమాజ నిర్మాణంలో సహజంగా ఎదురయ్యే చిక్కులవల్ల, అన్ని విశ్వాసాలను నిర్మూలించాలన్న సిద్ధాంతం విజృంభణకు దిగ్గమని చిన్నపాటి బూర్జువాల అశక్త బట్టబయలు కావడమని ఇక్కడ అభివర్ణించారు.

స్పానిష్ కమ్యూనిస్ట్ పార్టీ చైర్మన్ శ్రీమతి డోలారిస్ ఇబారురి ప్రావిన్స్ వ్యాసంలో పై విధంగా విమర్శించారు. ఆ వ్యాసాన్ని "ప్రవదా" పత్రిక నిన్నటి సంచికలో ప్రచురించారు.

ప్రజల స్పానిష్ కమ్యూనిస్ట్ లేవిన ఈ పత్రిక విమర్శకు పోలియట్ అధికారుల ఆమోదం లభించి ఉంటుందన్నది మనిషిత.

పై పీస్ నాయకులు అవలంబించిన విదేశాంగ విధానం వైఫల్యంవల్ల ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని అణచివేయడమే చైనాలో ప్రస్తుతపు పోకడల లక్ష్యమని శ్రీమతి ఇబారురి తమ వ్యాసంలో చెప్పారు. విదేశాంగ విధానంద్వారా చైనా ప్రజలకు పరిణామించి ప్రతిష్ఠ కోల్పోయింది. దేశ ఆర్థికాభివృద్ధికోసం చైనీస్ నాయకులు అవలంబించిన మార్క్సిజం వ్యతిరేక ప్రణాళిక ప్రతిఫలం దేశంలో ఆర్థికంగా అత్యంత క్లిష్ట పరిస్థితి నెలకొన్నది మీది.

చైనీస్ నాయకులు ప్రజల పరిస్థితి బాగులేదని అంగీకరించారు. యుద్ధోన్మాదాన్ని తెరమీదకు తెచ్చారని తత్ఫలితంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు బలపడుతున్నారని ఆమె విమర్శించారు.

చైనా ప్రజలకు పోలిస్ నిరంకుశ పిడికిలి బిగుసుకుపోయి ఉన్నదని ఆమె చెప్పుతున్న వక్రభాష్యాలు విన్నవారికి వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది. ఆ పరిస్థితి ఎంతగా మారిపోయిందంటే ఆ దేశంలో ఎవరికీ ఏ విధమైన స్వేచ్ఛ లేదు. ఆ దేశంలో ఎవరికీ ఏ విధమైన స్వేచ్ఛ లేదు. ఆ దేశంలో ఎవరికీ ఏ విధమైన స్వేచ్ఛ లేదు. ఆ దేశంలో ఎవరికీ ఏ విధమైన స్వేచ్ఛ లేదు.

భారత, లావోస్ దేశాల మధ్యసంబంధాల మెరుగుదలకు కృషి

ఉపరాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7 (పి.టి.ఐ)

లావోస్ భారత దేశాలమధ్య సహకారాలకు ఒకరి అభిప్రాయాలపట్ల ఒకరు అవగాహన ఉన్నదని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు.

లావోస్ యువరాజు ఇక్కడ గౌరవార్థం చేసిన విందుసందర్భంగా ప్రసంగిస్తూ డాక్టర్ జాకీర్ హుసేన్, ఆసియాలోని దేశాలన్నీ ఎదుర్కొంటున్న ఆర్థికసమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు.

లావోస్ భారత దేశాలు ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో పరస్పరం సహకరించుకోవాలని, సాంస్కృతిక సంబంధాలు పెంపొందించుకోవాలని సూచించారు.

భారత దేశంలో ఎవరికు అభిమానిచిన అందరూ పూర్వకాలంనుండి కృతజ్ఞతలు తెలియచేస్తూ యువరాజు మాట్లాడుతూ పర్యటనవల్ల ఉభయ దేశాల స్నేహానికి బాటు మరింతపటిష్ఠం కాగలవని అన్నారు.

మీర్‌ఖాన్‌పేట పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

మీర్‌ఖాన్‌పేట నవంబర్ 7

మీర్‌ఖాన్‌పేట ఆస్పర్ కేమరీ పాఠశాల విద్యార్థులు ఇటీవల శ్రీ పి. రత్నయ్య ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన సమావేశమై 1966-67 సంవత్సరమునకు విద్యార్థి మంత్రివర్గం నకు ఈక్రిందివారిని ఎన్నుకున్నారు

ముఖ్యమంత్రి : పి. ముకుంద ఉప ముఖ్యమంత్రి : కె. సావిత్రి విద్యా మంత్రి : యన్. సత్యనారాయణ ఆరోగ్యమంత్రి : బి. శ్రీబాబ్ రెడ్డి. ఆహారమంత్రి : యమ్ రామచందర్ సాంస్కృతిక మంత్రి : పి అంజయ్య వ్యవసాయమంత్రి : యన్. చంద్రమౌళి కిరణ మంత్రి: పి రాయచందర్

ఉప మంత్రులు

బి ప్రభావతి బి. పద్మన, కె రామేశ్వరి మన్ను పి. చంద్రశేఖర్ డి. ఈశ్వరయ్య.

సామరస్య సాధనకు వియత్నాం పోరాట విరమణ అవసరం

అమెరికాకు రష్యా సూచన

మాస్కో, నవంబర్ 7 (రాయిటర్)

వియత్నామ్‌లో యుద్ధం కొనసాగించినంత కాలం అమెరికాతో కమ్యూనిస్టు దేశాల సంబంధాలను మెరుగుపరచడానికి తిరిగి ప్రయత్నాలన్నీ వ్యర్థాలాగలవని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సెక్రటరీ ఇక్కడ అన్నారు.

వియత్నామ్‌లో యుద్ధ విరమణకై వియత్నాంలోని ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాన్ని సోవియట్ ఇప్పటికే సమర్థిస్తుందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సోవియట్ కార్యదర్శి అర్విద్ పెల్షే అన్నారు.

అక్టోబర్ మహావిప్లవం 49వ వార్షికోత్సవసందర్భంలో క్రెమిన్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

విద్యార్థులు తిరిగి తరగతులకు పంపేటరు

హైదరాబాద్, నవంబరు 7 (యు. ఎన్. ఐ)

యూనివర్సిటీ స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాలని కోరుతూ అధ్యాపకులు సాగిస్తున్న ఉద్యమాన్ని బలపరుస్తూ గత పదిరోజులపాటు సమ్మెచేసిన ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలల విద్యార్థులు నగరంలోని అనుబంధ కళాశాలల విద్యార్థులు నేడు తిరిగి తరగతులకు హాజరైనారు.

యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలలో తరగతులకు చాలా తక్కువమంది విద్యార్థులు హాజరైనారు. దీపావళి పండగ దగ్గరకు వస్తున్నందువల్ల చాలా మంది విద్యార్థులు ఇళ్ళకు వెళ్ళిపోవడంవల్ల సమ్మె విరమిస్తూ విద్యార్థి సంఘాలు విన్నాల్సాతి కాగా పొద్దు పోయిన తరువాత గైకొన్న నిర్ణయం విద్యార్థులలో చాలా మందికి తెలియక పోవడంవల్ల ఎక్కువ మంది నేడు తరగతులకు హాజరు కాలేదు.

విద్యాకమిషన్ సిఫార్సులను అమలు పరచగలమని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు సమ్మె విరమిస్తూ నిర్ణయం గైకొన్నారు. ముందు గైకొనవలసిన చర్యలను గూర్చి అధ్యాపకులు నేడు నిర్ణయించుకుంటారని తెలుస్తున్నది.

అధ్యాపకులు కళాశాలకు వచ్చి పాఠాలు చెప్పకపోవటం తరగతులకు వెళ్ళి పాఠాలు చెప్పరాదని నిర్ణయించుకున్నారు.

అధ్యాపకులపట్ల సానుభూతిగా సమ్మె చేసిన ఎన్ జి వోలు పాలుగల తరగతి ఉద్యోగులు కూడా నేడు పనికి హాజరైనారు.

సంస్కృతభాషాప్రచారిణి పరీక్షా ఫలితాలు

చిత్తూరు నవంబరు 7

సంస్కృత భాషా ప్రచారిణి సభ (చిత్తూరు) గత సెప్టెంబరు 10 11 12వ తేదీలలో నిర్వహించిన సంస్కృత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు:

పరిచయ

1వ తరగతి

6 7 8 9 10 16 18 22 23 24 29 82 84

133 37 38 39 40 42 43 50 51 52 54 55 57 58 60 61 63 80 81 82 84

204 05 07 19 30 34 45 47 78 92.

300 18 19 20 23 42 43 45 46 47 48 49 50 56.

412 14 16 17 29 34.

507 15 16 22 23 33 54 59 and 60.

2వ తరగతి

3 11 12 13 14 17 20 21 27 30 46 47 57 60 61 65 68 75 81 99.

134 36 41 64 66 68.

201 02 18 23 31 33 36 37 40 44 48 73 79 80 81 90 98.

306 07 09 21 22 24 25 26 41 44 51 54 81 83 85 88.

409 10 13 15 18 22 24 25 26 30 31 32 35 76 79.

503 05 21 25 26 27 30 31 32 39 48 52 53 and 55.

3వ తరగతి

2 15 19 25 41 42 43 48 56 58 59 67 70 71 72 73 74 76 80 85 93 95.

123 32 71 83 87.

224 25 26 41 72 74 75 76 77 89 91 94 99.

301 08 39 40 53 79 80 86 87 93 97.

405 06 11 20 21 27 33 78 81 82 84 89 90.

506 24 28 29 40 42 43 44 and 66.

అభిజ్ఞ

1వ తరగతి

36 50 100 185.

249 58 86 88.

303 12 30 59 60 62 65.

509 10 35 and 46.

2వ తరగతి

5 33 49 51 53.

101 26 29 30 31 44 49 73 74 86 88.

211 13 14 52 53 54 55 57 64 68 69 70 84 85 87.

302 04 05 10 11 29 31 32 34 36 37 57 58 63 64 66 67 68 69 70.

438 59 60.

511 17 18 36 and 61.

3వ తరగతి

32 37 52 54 55 63 89 90 91.

103 05 06 07 27 45.

210 16 50 51 56 59 61 62 63 65 71.

327 61 71.

439 40 51 53 92 95.

512 and 56.

విచక్షణ

1వ తరగతి

110 115 119 and 558.

2వ తరగతి

38 44 45.

113 14 16 21 22 89 91.

220 21 22 95.

338 73 74 75 76 463 64 66 67 69 97.

514 19 and 64.

3వ తరగతి

39.

109 18 20 75 76 90.

313 14 15 16 17.

468 96 98 99.

500 62 63 and 65.

సమర్థ

1వ తరగతి

Nil

2వ తరగతి

Nil

3వ తరగతి

178 and 520.

1వ భాగంలోమాత్రమే ఉత్తీర్ణులైన అభ్యర్థులు.

194 and 196.

193 198 377 378 470 471 501 502 and 513.

కోవిద

రెండవ భాగంలో మాత్రమే ఉత్తీర్ణులైన అభ్యర్థులు;

1వ తరగతి

Nil

2వ తరగతి

472 only.

3వ తరగతి

Nil

రెండవ భాగం మాత్రమే:

199 and 200.

4వ భాగం మాత్రమే;

179 and 473.

1 2 3 భాగాలు మాత్రమే:

64.

పై పరీక్షలలో దిగువ పేర్కొనిన అభ్యర్థులు పదమ పేజీలో ప్రథములుగా ఉత్తీర్ణులైనారు

సర్టిఫికేట్ 848 శ్రీ ముప్పు మధుసూదన్

అభిజ్ఞ 288 శ్రీమతి అలివేలు

పై ద్యశాస్త్రం సంగనల్లూరు మ్రాపాస్.

విచక్షణ 119 ఎం. పి. శ్యామల

కోవిద 1 [illegible]

మున్సిపల్ వార్డులలో అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీలఏర్పాటుకువిజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 7 (ఎ.ఎన్.ఎస్)

జనరల్ ఎన్నికల దృష్ట్యా నగర మున్సిపల్ వార్డులలోని కాంగ్రెస్ కమిటీలకు పునరుద్ధరించే విషయాన్ని పరిశీలించడానికై 16,17 మున్సిపల్ వార్డులకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గత శుక్రవారంనాడుచంచల్ గూడామాలా మందిరంలో సమావేశమైనారు. సమావేశానికి చంచల్ గూడా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మహ్మద్ ఖాదర్ ఖాన్ అధ్యక్షత వహించారు. 16 17 వార్డులలోని 5 మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఈ సమావేశాన్ని ఎల్పాటుచేసారు.

నగర మున్సిపల్ వార్డులలోని కాంగ్రెస్ కమిటీలను పునరుద్ధరించవలసిన అవసరాన్ని శ్రీ మల్లారెడ్డి శ్రీమతి ఖదీజా అలీ ఖాన్ శ్రీ కె. శ్రీ, శ్రీ ఎస్. ఆర్. యోగి, శ్రీ రహీంఖాన్ శ్రీ బి. రామ్‌దేవ్ ప్రసంగించారు. సమావేశం ఈ సందర్భంలో ఒక తీర్మానం చేసింది. నగర కాంగ్రెస్ కమిటీ దిగువ స్థాయిలో కాంగ్రెస్ కమిటీలు లేని కారణంవల్ల కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని సమర్థవంతంగా కొనసాగించడం సాధ్యం కాదన్న అభిప్రాయాన్ని తీర్మానం వ్యక్తం చేసింది. మండల కాంగ్రెస్ కమిటీలను రద్దుచేసి వాటిస్థానే అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయవలసిందని నగర కాంగ్రెస్ కమిటీకి, ఎ.ఐ.సి.సి.కి విజ్ఞప్తి చేసింది.

ఆర్బిటర్-2 అమెరికన్ ఉపగ్రహ ప్రయోగం

కేప్ కెన్నెడీ నవంబర్ 7 (రాయిటర్)

ముప్పుందు చంద్రునిపై రోదసీ యాత్రికులు దిగడానికి అనువైన స్థలాన్ని కనిపెట్టడానికి ఉద్దేశించిన అమెరికాకారి ఆర్బిటర్-2 భాయాచిత్ర గ్రహాక ఉపగ్రహం చంద్రునికై ప్రయాణం ప్రారంభించినది

8రోజుల పాటు జరుపుతున్న ఈ ఉపగ్రహాన్ని భారత కాలమానప్రకారం ఈ రోజు తెలవారుజామున 6-41 గంటలకు ప్రయోగించారు.

ఐదు రాష్ట్రాలలో వర్షాభావం వల్ల పైరులకు అపారనష్టం

రాజ్యసభలో మంత్రి మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 7 (యు ఎన్ ఐ)

బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లో కొన్ని ప్రాంతాలు, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో వర్షాభావం వల్ల పైరులకు అపారమైన నష్టం కలిగిందని ఆహార, వ్యవసాయాల ఉపమంత్రి శ్రీ ఎన్. డి. మిశ్రా నేడు రాజ్యసభలో చెప్పారు.

సెప్టెంబరు, అక్టోబరు నెలలలో బీహార్ రాష్ట్రమంతటా యెడతెరపిలేని కాటకపరిస్థితి నెలకొంది

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో వర్షాభావంవల్ల కాదాపు 45 నుండి 55 శాతం వరకు పైరులకు నష్టంవాటిల్లిందని, కేంద్ర అధ్యయన బృందం సమర్పించిన నివేదికవల్ల తెలుస్తోంది.

సరుగా పెక్కురోజులపాటువర్షాలు కురవనందువల్ల పరిస్థితి ప్రమేపిడీకరించింది. పైరులనష్టాన్ని గురించి అధ్యయన బృందం సమర్పించిన నివేదికలో రూపొందించిన అంచనాలకంటె, పైరు నష్టం అధికంగా ఉన్నట్టు కనపడుతూంది

అగస్టు నెల మూడవ వారం నుండి ఉత్తర ప్రదేశ్‌కు చెందిన తూర్పు ప్రాంతాలు వర్షాభావానికి గురియైనట్టు తెలియ వస్తోంది. కాని ఎన్ని నష్టం కలిగేది పేర్కొనడానికి పూర్తి వివరాలు దొరకలేదని శ్రీ మిశ్రా చెప్పారు.

కేంద్ర అధ్యయన బృందం సమర్పించిన నివేదికవల్ల రాష్ట్రాలలోని 61 జిల్లాలకు 41 జిల్లాలలో తిన్న ప్రమాణాలలో కాటకపరిస్థితులు ఏర్పడినట్టు తెలుస్తూంది.

మామూలుగా ఇక్కడపండే ధాన్యపు పంట 54 లక్షల టన్నులు ఉంటుంది. కాని ప్రస్తుతపు ధాన్యపు పంట 34 నుండి 36 లక్షల టన్నుల వరకు వుండవచ్చునని అధ్యయన బృందం అంచనా వేసింది.

సెప్టెంబరు, అక్టోబరు నెలలలో వర్షాలు కురవనందువల్ల నేలలో తడి తగ్గిన కారణాన రాబీ పైరు మామూలుగా వేసేదానికంటె 75 శాతం తక్కువే పుండవచ్చునని తెలుస్తూంది

రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాలలోను, గుజరాత్, మధ్యప్రదేశ్, రాష్ట్రాలలోను ఏర్పడిన వర్షాభావం వల్ల కరిప్ పంటలు కూడా సహజానికి గురియైనట్టు తెలియ వస్తూంది. కాని ఎన్ని నష్టం కలిగేది పేర్కొనడానికి పూర్తి వివరాలు దొరకలేదని శ్రీ మిశ్రా చెప్పారు.

రాఘవాచారికి సన్మానం

టీచర్ల సంఘ నిర్ణయం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, నవంబరు 7

ఇటీవల ఇక్కడ జరిగిన రాష్ట్రీయోపాధ్యాయ సంఘ స్థానికశాఖ కార్యవర్గ సమావేశం శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రాఘవాచారికి సన్మానం చేయడానికి నిశ్చయించినది. సమావేశానికి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ. పాపాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. సంస్థ కార్యదర్శి శ్రీ నాగలింగం అతిథులకు స్వాగతం చెప్పారు. సమావేశానికి హాజరైన అతిథులలో శ్రీ దంగేలావుబాదపీ కూడ ఉన్నారు.

సంగారెడ్డిలో రాష్ట్ర అవతరణ ఉత్సవం

సంగారెడ్డి, నవంబర్ 7

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాలకు సంగారెడ్డిలో యీ నెల 1వ తేదీన అతి వైభవంగా జరిపారు. హైస్కూలు విద్యార్థులకు "కుటుంబ నియంత్రణ"పై జరిపిన వక్తృత్వ పోటీలలో 26 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

